ప్రజాశక్తి

Vol. 2, no. 32

(Feb. 4, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 32

(Feb. 4, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 4—2—47 మంగళవారం [సంచిక 32

హుబ్లీ కమ్యూనిస్టు అరెస్టు

హుబ్లీ, ఫిబ్రవరి 2

"బ్లడ్‌బాత్ ఇన్ అమల్నేర్" అనే పుస్తకం అమ్ముతూన్నందుకై కామ్రేడ్ ప్రసాద్ అనే కమ్యూనిస్టును పోలీసులు అరెస్టు చేశారు.

అమల్నేరు అనేచోట కార్మికులపై పోలీసులు కాల్చి 9 మందిని చంపిన విషయాన్ని గురించి కామ్రేడ్ డాంగే వ్రాసిన పుస్తకం యిది.

పికెటింగ్ చేయరాదు

కొచిన్ ప్రభుత్వ ఆజ్ఞ

ఎర్నాకులమ్ ఫిబ్రవరి 3

అనేక ప్రదేశాలలో కార్మికులు పికెటింగు జరుపుతున్నారనీ, ఆ విధంగా నేరదం పనిచేయదలచుకున్నవారి స్వాతంత్ర్యాన్ని అరికట్టడమే గనక అటువంటి వారిని దౌర్జన్యం చేసిన నేరానికి శిక్షిస్తామని కొచిన్ ప్రభుత్వం ప్రకటిస్తూంది.

బెజవాడలో ప్రజలపై లాఠీచార్జి

రోడ్డునపోయేవారికి దెబ్బలు

80 ఏళ్ళ వృద్ధు 8 ఏళ్ళబాలిక కూడా, గాయపడ్డారు : యిద్దరు అరెస్టు

(మా విలేఖరి)

బెజవాడ, ఫిబ్రవరి 3

నిన్న సాయంత్రం బెజవాడలో అరండల్ సత్రం ఎదుట సిటీ యువజన, విద్యార్థి సంఘాలు మద్రాసు ఆర్డినెన్సును నిరసిస్తూ ఏర్పరచిన బహిరంగసభకువచ్చిన ప్రజలపై పోలీసులు విచ్చలవిడిగా లాఠీచార్జీ చేశారు. మీటింగు ఒక అరగంటకు ముగుస్తుందనగా రిజర్వుపోలీసులతో సబ్‌యిన్‌స్పెక్టర్ వచ్చి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్నిగాని, కాంగ్రెసు ప్రభుత్వాన్నిగాని విమర్శించడానికి వీలులేదన్నారు. అధ్యక్షులు సభ ఎందుకో చెపితే వూరుకున్నాడు. తర్వాత కొంత సేపటికి సభ ముగిసింది. ప్రజలు నినాదాలు చెప్పుతుంటూ ఇళ్ళకు వెళ్ళిపోతున్నారు. ఆ సమయంలో పోలీసులు లాఠీచార్జీ ప్రారంభించారు. 80 ఏళ్ళ ముదుసలి స్త్రీ 8 ఏళ్ళ బాలికకూడ గాయపడినవారిలో ఉన్నారు. ఆ బాలిక మీటింగుకు సమీపంలోవున్న ఒక కిళ్లీకొట్టు దుకాణదారు కూతురు. ముసలమ్మ మీటింగు ప్రదేశానికి సమీపంలోనే నివసిస్తూవున్న యామె. వీరుగాక ఎందరో వీధిన పోతూవున్నవారికి గాయాలు తగిలినాయి. మొత్తం 30 మంది వరకు గాయపడ్డారు. యిద్దరిని అరెస్టు చేసారు.

ఒక దెబ్బలుతిన్న వ్యక్తిని కలుసుకొని ఏమి జరిగిందని అడిగాను. దానికి ఆయన ఇల్లా చెప్పారు:

"మీటింగు జరుగుతూవుందంటే చూడడానికి వచ్చాను. మీటింగు అయిపోయింది. ఎదురుగావున్న సందులోంచి జనం వెళుతూన్నారు. వెనకనుంచి పోలీసులు కొట్టుకుంటూ వస్తున్నారు. ఎవరో పొరుగు ఊరినుంచి బజారుపని మీద వచ్చాడట ఒకాయన. ఆయన చెయ్యి విరిగిపోయిందని ఏడుస్తున్నాడు. "ఎందుకయ్యా వెళ్ళిపోతూవున్నవాళ్ళని అల్లా కొడతారు" అన్నాను. వెంటనే రెండుదెబ్బలు నాకు తగిలేయి."

ఆయనకు వెన్నుమీద నల్లగా కిదుము కట్టిన దెబ్బగుర్తు కనిపించింది. రెండోదెబ్బ భుజంమీద తగిలింది.

మీటింగువేపునుంచి వస్తూన్న కొందరు స్త్రీలనుచూసి ఏమిజరిగిందని అడిగాము. వారు మీటింగు చూడడానికే వచ్చారు. వారిలో ఒకరు ఇల్లా చెప్పారు :

"మీటింగు అయిపోయి వస్తూన్నాము. కొద్ది గజాలదూరం వచ్చేటంతకు పోలీసులు వెనకవేపునుంచి కొట్టుకుంటూ పరుగెత్తి వచ్చారు. మేము ప్రక్కనున్న అరుగు ఎక్కాం మాకుంటె ఒకటి రెండుగజాలు ముందు నడుస్తూన్న 8 ఏళ్ళ బాలికను పోలీసువాడు లాఠీతో కొట్టాడు. ఆమెఏడుస్తూ చదికిలపడి పోయింది."

అక్కడ ఘటనలుచూసిన వారందరూ కూడా పోలీసులు ఈ లాఠీచార్జి చేయడానికి అవసరం ఏమీ లేదనీ, ఏవిధమైనహెచ్చరికా [illegible] ఇళ్ళకు మళ్ళిపోతూన్న ప్రజలమీదపడి, విచక్షణారహితంగా కొట్టారని చెప్తున్నారు.

విద్యార్థిచేతిమీద బ్లేడుతో చీరాడు

బెజవాడ పోలీసుల దురంతం

బెజవాడ, ఫిబ్రవరి 3

ఈ వేళ కనగల వెంకటేశ్వర్రావు అనే 'ఉదయభారతి గురుకులం' విద్యార్థి, బెనారెస్ మెట్రిక్ పరీక్షకు హాల్ టిక్కెట్టుకోసం బెజవాడ టౌనుకువచ్చి, మధ్యాహ్నం గురుకులానికి తిరిగి వెళ్తున్నాడు. దారిలో రైవస్ కాలువ రోడ్డుమీద పోలీసు డ్రెస్‌లోవున్న ఒక కానిస్టేబులు, మరొక మఫ్టీ అతనిని అడ్డగించి, గట్టిగా పట్టుకొని "నీవు కమ్యూనిస్టువా?" అని గదమాయించారు.

ఆ విద్యార్థికి కమ్యూనిస్టు పార్టీతో ఏమీ సంబంధం లేదు. అంతమాత్రంతో ఆ పోలీసులు తృప్తిపడలేదు. "నిన్నటి ఊరేగింపులో పాల్గొన్నావా?" అని అడిగారు. "పాల్గొన్నాను" అని ఆ 16ఏళ్ళ యువకుడు ధైర్యంగా జవాబు చెప్పాడు. "సుందరయ్య ఎక్కడున్నాడు?" అని తిరిగి ప్రశ్న. "నాకు తెలియదు," అని విద్యార్థి జవాబు చెప్పాడు.

"చెబుతావా, చెప్పవా" అని వారిద్దరూ అతనిని తీవ్రంగా కొట్టనారంభించారు. బీర్లాల మీద బూటుకాలతో తన్నారు. అతని ముఖంపైని మట్టి పూశారు. చివరకు, మఫ్టీ ఆ విద్యార్థిని అదిమిపట్టుకోగా, డ్రెస్‌మీద వున్న పోలీసు అతని ఎడమ చేతిమీద, బ్లేడ్‌తో, రెండు అంగుళాల పొడవున శిలువ మాదిరిగా చీరాడు. రక్తం బాగా చిమ్మింది. ప్రజలు గుమికూడకముందే పోలీసులు పారిపోయారు.

యుద్ధకాలంలో నాజీ నరహంతకులు, ఆక్రమిత దేశాల్లోని ప్రజలనుపీడించి, వారిముఖాల మీదా, ఛాతీలమీదా స్వస్తిక గుర్తులను కత్తులతో చెక్కేవారు. ఆ చిత్రహింసలను గుర్తుకు తెస్తూంది ఈ ఘటన అని చూచిన వారంతా ఆందోళనను వెలిబుచ్చారు.

పోలీసులకు అసాధారణ అధికారాల నిస్తున్న కొత్త ఆర్డినెన్సు శాంతిరక్షణ ఆర్డినెన్సా? లేక శాంతిభక్షణ ఆర్డినెన్సా అని ప్రశ్నిస్తున్నారు.

కమ్యూనిస్టులపై దాడులు

అడ్జర్నుమెంటు వీగిపోయింది

కేంద్ర శాసన సభలో పటేల్ కుంటిసాకులు

ఢిల్లీ, ఫిబ్రవరి 3

భారతదేశం అంతటా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులమీదా, కమ్యూనిస్టుల ఇండ్లమీదా, రైతు, కార్మికసంస్థల ఆఫీసులమీదా పోలీసులు దాడిజరిపి, పత్రాలను తీసుకొనిపోవడము, మనుష్యులను అరెస్టుచేయడం మొదలుగాగల చర్యలను చర్చించుటకై కేంద్ర శాసనసభలో సుప్రసిద్ధ కార్మికనాయకులు ఎన్. ఎమ్. జోషీ తెచ్చిన అడ్జర్నుమెంటు తీర్మానాన్ని అధ్యక్షులు త్రోసిపుచ్చారు.

ఆ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ పటేల్ (పోలీసుశాఖ సభ్యులు) ఇల్లాచెప్పారు :

"భారత రక్షణశాఖ ఆఫీసునుండి, ఏప్రియలు, ఆగస్టునెలలలో కొన్ని రహస్య పత్రాలు దొంగిలించబడినాయి. ఈవిషయమై బొంబాయి ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటువద్ద కేసు పెట్టబడింది. ఈవిషయమై బొంబాయి ప్రభుత్వంతో కేంద్రప్రభుత్వం ఉత్తరప్రత్యుత్తరాలు జరిపింది. అధికార రహస్యాల దొంగిలించిన నేరం క్రింద కేసు పెట్టవచ్చునని న్యాయవేత్తలు చెప్పారు. ఆ ప్రకారం 'పీపుల్స్ ఏజ్' సంపాదకునిపై కేసు పెట్టబడింది. అదేవిధంగా 'ఆపరేషన్ అసైలమ్' ప్రకటించినందుకు మరో కేసు పెట్టబడింది. ఈకేసుల సందర్భంలో బొంబాయి పోలీసులు సోదాలు చేశారు, అవిధంగా అపహరించబడిన కాగితాలను దాచివేయకుండేటందుకై ఒకేమారు అనేక ప్రదేశాలలో సోదాలు చేయవలసివచ్చింది. 165 సెక్షను అధికారంతో [illegible] శాఖ సహాయం కోరింది. వారు సహాయపడ్డారుతప్ప అంతకన్న ఏమీ చేయలేదు."

ఆర్డినెన్సుపై నిరసన

ఆంధ్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ తీర్మానం

గుడివాడ, ఫిబ్రవరి 1

ఆంధ్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ అడ్‌హాక్ కమిటీసభ గుడివాడలో జనవరి 27 వ తేదీన జరిగింది.

ఆంధ్రదేశంలోని పలుప్రాంతాల నుంచి ఆంధ్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సభ్యులు, కార్యకర్తలు, సానుభూతిపరులు ఈ సమావేశానికి హాజరయారు. అడ్‌హాక్ కమిటీ సభ్యులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, బండి జగన్నాథం, ముసునూరి బాలకృష్ణ, రామకుమారవర్మగార్లు వచ్చారు. ఏడెనిమిది ఘంటలచర్చ అనంతరం దేశంలో ఈమధ్యన అమలు జరుపబడుతున్న నిర్బంధవిధానంపై యీ క్రింది తీర్మానం ప్యాసు చేసినట్లు తెలుస్తున్నది :

"దేశం అంతటా కమ్యూనిస్టుల పైననూ కొన్ని ప్రాంతాలలో కాంగ్రెసు సోషలిస్టు ప్రముఖుల పైననూ జరపబడుతున్న నిర్బంధవిధానాన్ని యీ సభవారు తీవ్రంగా నిరసిస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీ వారి జాతీయ వ్యతిరేక వంథాతో మా పార్టీకి వున్న తీవ్ర భేదాభిప్రాయాలు అందరికీ తెలిసినవే. అంతమాత్రంచేత [illegible] అణచివేయ ప్రయత్నించడాన్ని మేము హర్షించజాలము. ఆర్డినెన్సుల రాజ్యం, వాక్సభా పత్రికా స్వాతంత్ర్యాలు మొదలగు పౌరసత్వహక్కులను భగ్నంచేసి, దైనందిన ప్రజా జీవితాన్నే భరింపరానిదిగా చేసివేస్తుంది. కనుక ప్రతి స్వాతంత్ర్య వాంఛాపరుడూ, ఆర్డినెన్సును ఎదుర్కోవాలని ఈ సభ హృదయపూర్వకంగా కోరుతున్నది.

జమీందారీ విధానాన్ని మద్రాసు ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలనీ, మద్రాసు ప్రభుత్వ టెక్స్‌టైల్ పాలసీని వ్యతిరేకించాలని కూడా ఈ సభ తీర్మానిస్తున్నది."

ఆర్డినెన్సును ఉపసంహరించుకోవాలి

కాంగ్రెసు శాసన సభ్యుల పార్టీలో వైద్యనాధ అయ్యర్ తీర్మానం

మద్రాసు, ఫిబ్రవరి 2

నేటి ఉదయం బాన్‌క్వెటింగ్ హాలులో కాంగ్రెసు శాసనసభ సభ్యుల సమావేశం ప్రకాశంగారి అధ్యక్షతను జరిగింది. "మద్రాసు ప్రజారక్షణ" ఆర్డినెన్సుపై చర్చ జరిగింది.

మొత్తం కాంగ్రెసుపార్టీ సభ్యులు 194 మందికిగాను 135 మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు. ఈ క్రింది చర్చ జరిగినట్లు తెలుస్తోంది

మొదట ప్రకాశంగారు ఆర్డినెన్సును తీసుకురావడాన్ని సమర్థించుకుంటూ మాట్లాడారు. రేపే (3 వ తేదీ) దీనిపై చర్చ జరుగుతుంది కాబట్టి సభ్యుల అభిప్రాయాలను తెలియజేయవలసినదని కోరారు.

ఈ ఆర్డినెన్సు అక్రమమని వైద్యనాధఅయ్యర్ తీర్మానం

"ప్రస్తుతరూపంలో ఈ ఆర్డినెన్సును ప్రతిపాదించడం అక్రమమనీ, ప్రజల పౌరస్వత్వాలను ఇది అణచివేస్తూందనీ, కాంగ్రెస్ శాసనసభా పార్టీ భావించుతోంది" అని ఒక తీర్మానం తెచ్చారు. ఆ తీర్మానంపై వైద్యనాధఅయ్యర్‌గారు సుమారు ఒక గంటసేపు ఉపన్యసించారు.

"ఇన్నాళ్లుగా కాంగ్రెసు అసమ్మతి తెలియజేస్తూవచ్చిన నిర్బంధ శాసనాలన్నీ ఈ ఆర్డినెన్సులో తీసుకురాబడినాయి. డిఫెన్సు ఆఫ్ ఇండియారూల్సు క్రింద ఆర్డినెన్సులను జారీచేసిన బ్రిటిష్ నిరంకుశాధికారుల వరప్రసాదం ఇది అని నా భావం. ఆ ఆర్డినెన్సులలోని నీచమైన అంశాలన్నీ ఈ ఆర్డినెన్సులో గుదిగుచ్చబడినాయి. ఇదివరకటి ఆర్డినెన్సులన్నీ దీనితో తులతూగవు. ఈ ఆర్డినెన్సు క్రింద ఉండే అసాధారణాధికారాలను అనుభవంలేని, తెలివితక్కువ అధికారులు దుర్వినియోగపరచడానికి ఎంతో అవకాశం వుంది. ప్రధానిచెప్పినట్లు పరిస్థితులువిషమించియుండినట్లయితే, ఉద్యోగులు ఇదివరకేదైనా చర్యలు తీసుకొనవలసింది కాని, హఠాత్తుగా ఆర్డినెన్సును ప్రవేశపెట్టవలసిందికాదు. ఈ ఆర్డినెన్సులోని అంశాలు, రాష్ట్రంలో శాంతి భద్రతలను అల్లకల్లోలం చేస్తాయి. ఇంతవరకూ కాంగ్రెసు ఖండించుతూవచ్చిన చర్యలకు కాంగ్రెస్‌పార్టీ బాధ్యత వహించవలసి వస్తుంది. హద్దుమీరి నడిచే వ్యక్తులెవరైనా వుంటే, వారిని అదుపులో ఉంచడానికి ఇతర రాష్ట్రాలలో తీసుకు వచ్చిన లాంటి చట్టాలను తీసుకువస్తే సరిపోయేది." అని వైద్యనాధ అయ్యరుగారన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

మన నెత్తికే చుట్టుకోవచ్చు

"ఒకవేళ మంత్రి పదవులనుండి కాంగ్రెసు తొలగిపోవలసివస్తే ఈ ఆర్డినెన్సు కాంగ్రెసుకే ముప్పుతెస్తుంది. ప్రజామంత్రివర్గమని చెప్పుకొనే మన మంత్రివర్గం కొత్త సంవత్సరపు కానుకగా దీనిని ప్రజలపై ప్రయోగించడం తగదు."

వరదాచారిగారి ఖండన

యస్. యస్. వరదాచారిగారు వైద్యనాధ అయ్యర్ తీర్మానాన్ని బలపరుస్తూ ఇలా మాట్లాడారు.

"అసెంబ్లీలో ప్రధాని వివరించినది నిజమని అనుకున్నా, సాధ్యమైనంత తక్కువ నిర్బంధంతో పరిస్థితిని అదుపులోకి తేడానికి తగు అధికారాలను ఏర్పరుచుకుంటే సరిపోయేది.

ఈ విషయంలో ఇతర పార్టీల నాయకులతోకూడ సంప్రదించి యుండవలసింది. ఇంతేగాక గాంధీజీని ఇతర రాష్ట్రాలలోని ప్రముఖ కాంగ్రెసునాయకులనుకూడా సంప్రదించి యుండవలసింది. వెనుక రాజగోపాలాచారిగారు క్రిమినల్ ప్రొసిజర్‌కోడ్‌ను సవరింపదలచితే, గాంధీజీ తగదని సలహా ఇచ్చారు. రాజగోపాలాచారి ఆ ప్రయత్నం మానాడు. ప్రధానికి ప్రజలలో విశ్వాసం పోయింది. పార్టీలోకూడా పూర్వమున్నంత విశ్వాసం ప్రధానికి పోయింది. అందుచేతనే ఇలాంటి ఆర్డినెన్సు తీసుకువచ్చినట్లు కనపడుతుంది.

అల్లూరి నిరసన

అల్లూరి సత్యనారాయణగారిలా మాట్లాడారు : "స్వాతంత్ర్య సమరం ఇంకా ముగియలేదు. ఇలా తప్పుడు ఈ ఆర్డినెన్సును అమలుపరచ పూనుకోడం ప్రమాదకరమైన పని. ప్రజా ప్రభుత్వంలో పౌరస్వత్వహక్కు లేర్పడతాయని ప్రజలాశించారు. కాని, పోలీసులకు అపరిమిత అధికారాలిచ్చి ప్రజలకు అపోహ కల్గించుతున్నారు."

అయ్యదేవర కాళేశ్వరరావుగారు వైద్యనాధయ్యరుగారి తీర్మానం బలపరుస్తూనే. ఆర్డినెన్సు ప్రయోగించడంకన్నా కమ్యూనిస్టుపార్టీని నిషేధించి యుండవలసిందని అన్నారట.

కె. మాధవమీనన్ తీర్మానానికి ఒక సవరణ తెచ్చారు. ఆర్డినెన్సుస్థానంలో కఠినచర్యలు తీసుకొనే బిల్లు తేవాలన్నారు. యం. సి. గోవిందమీనన్ ఆర్డినెన్సును సమర్థించుతూ మాట్లాడారు.

చర్చ ఇంకా పూర్తికాలేదు. పార్టీ సమావేశం మంగళవారానికి వాయిదా వేయబడింది.

భస్మాసుర హస్తం

కుంభకోణం, ఫిబ్రవరి 1

తమిళనాడు కాంగ్రెసు సంఘ సభ్యుడు, మాయవరం నగర కాంగ్రెసు కార్యదర్శి అయిన శ్రీ జి. నారాయణస్వామి నాయుడుగారిని చెన్నరాష్ట్ర శాంతిరక్షణ ఆర్డినెన్సు క్రింద కుంభకోణం డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు నేటి సాయంత్రం అరెస్టు చేశారు.

Microfilmed from photocopy

ప్రజాశక్తి
1947 ఫిబ్రవరి 4 : మంగళవారం

ప్రకాశంగారు ప్రజలకు సమాధానం చెప్పాలి

బెజవాడలో లాఠీఛార్జి

బ్రిటిష్ ప్రభుత్వాన్ని విమర్శించరాదట

పోలీసు హుకుం

బెజవాడలో కొత్త ఆర్డినెన్సును నిరసించుతూ 2 వ తేదీన బహిరంగసభ జరిగింది.

ప్రధాని శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు అసెంబ్లీలో ఆర్డినెన్సును సమర్థించుతూ పదేపదే కమ్యూనిస్టుల దౌర్జన్యాలను రెచ్చగొట్టారనివల్లించారు. తమ ఉపన్యాసంలో పోలీసు రిపోర్టులనుండి కొన్ని ఉదాహరణలను చూపి, తమవాదన సరియైనదని ఋజువు చేసుకోవాలని ప్రయత్నించారు.

ప్రకాశంపంతులుగారు ఇచ్చిన ఉదాహరణలోని సంఘటనలనే పరిశీలించితే సత్యం బయటపడుతుంది. ఆ సంఘటనలు అన్నిటిలోనూ దౌర్జన్యాలకు గురి అయింది ప్రజలు; లాఠీఛార్జీలు తిన్నది ప్రజలు; తుపాకి కాల్పులకు బలి అయింది ప్రజలు; స్త్రీలు, బాలురు, పురుషులు; ఈ దౌర్జన్యాలు చేసింది

ఎవరిది దౌర్జన్యం? పోలీసులదా? ప్రజలదా?

కమ్యూనిస్టులు రెచ్చగొట్టడంవల్ల కాదనీ వారికి తెలుసు.

గుంటూరులో పోలీసుదౌర్జన్యాలు

మా జీవైనికుల చేతుల్లోనూ తుపాకులున్నాయి: 8 సార్లు కాల్చారా; కాని పోలీసువాడు చావలేదు; ఇదేమి ఆశ్చర్యం!

ప్రకాశంగారూ! పోలీసువాళ్ళ రిపోర్టులు మీరు నమ్మవచ్చు!! వాటిలోంచి పాఠాలు

విద్యార్థుల సమ్మెలలో కూడ కమ్యూనిస్టులు దౌర్జన్యాలను రెచ్చగొట్టారని ఆరోపించారు.

మొదటి విషయం ఆ సమ్మెలు డిటెన్షన్ విధానానికి వ్యతిరేకంగా జరిగాయి. విద్యార్థి ఫెడరేషను, విద్యార్థి కాంగ్రెసు నాయకత్వాన బానిస విద్యావిధానంలోని లొల్లను తొలగించాలని యిది జరిపారు. కాంగ్రెసు విద్యార్థులు కమ్యూనిస్టు విద్యార్థులు, విద్యార్థిలోకమంతా పాల్గొంటూంది. వీటిని కమ్యూనిస్టులే రెచ్చగొట్టారనడంలో అర్థంలేదు.

ఇంత యీ సమ్మెల సందర్భంలో దౌర్జన్యాలు చేసిందెవరు? మచిలీపట్నంలో విద్యార్థులపైన లాఠీఛార్జీ చేశారు. మద్రాసులో

చల్లపల్లి ఎస్టేటులో

మునిసిపల్ కార్మికుల సమ్మె

జమీందారుల పక్షాన చేరి

రైతులపై దౌర్జన్యాలు

నిరాధారమైన ఆరోపణలు

కొవ్వూరు తాలూకాలో

విద్యార్థులపై ఆరోపణ

పోలీసు దౌర్జన్యాలకు కార్మికుల బలి

మధురలో

ఏలూరు తోళ్ళపనివారి సమ్మె

గుంటూరులో ఉప్పల సుబ్బారావు రాజ్యం

నెలవరకూ ఊరేగింపులు, సభలపై నిషేధం

గుంటూరు, ఫిబ్రవరి 2

జీతాలు తీసుకోడానికి పోలీసుల సిరకరణ

ఏలూరు పోలీసుల అసంతృప్తి

ఏలూరు, ఫిబ్రవరి 2

ప్రకాశంగారి ప్రకటన జమీందారీవర్గ సమర్థన

కృష్ణాజిల్లా రైతునాయకుని ప్రకటన

బెజవాడ, ఫిబ్రవరి 2

కృష్ణాజిల్లారైతుసంఘ కార్యదర్శి శ్రీ రామినేని విశ్వయ్యగారు ఈ విధంగా ప్రకటిస్తున్నారు.

మాతన ఆర్డినెన్సును సమర్థించుతూ ప్రకాశంగారు ఎసెంబ్లీలో ఇచ్చిన స్టేటు

వెళ్ళినప్పుడు కౌలుదార్ల రక్షణచట్టం చేశాం, మీరు భూములనుండి తొలగవద్దని ప్రకాశంగారు చెప్పారు. ఈసలహా తర్వాతనే రైతాంగానికి ధైర్యంచిక్కి, జమీందార్లు, రైతులు సాగుచేస్తున్న భూములను ఆమ్ముతుంటే వారు ప్రతిఘటించారు.

అదిగాక ఈ భూములన్నీ రైతులవి.

చల్లపల్లి దౌర్జన్యాలకు రైతాంగం ప్రతిఘటన

కౌలుదార్లకు రక్షణలేదు

కమ్యూనిస్టుపార్టీ నిధికి కష్టజీవుల విరాళాలు

రాజమండ్రి, ఫిబ్రవరి 1

రాజమండ్రి మున్సిపల్ కార్మికులు	100-0-0
„ ట్రాన్ వర్కర్లు	400-0-0

అల్యూమినియం వర్కర్లుకూడా ప్రతివాడు ఒక రోజుకూలి పార్టీఫండుగా యివ్వటకు తీర్మానించుకున్నారు.

గన్నవరంలో

గన్నవరం, ఫిబ్రవరి 1

గన్నవరం తాలూకా పెనుమత్స గ్రామములో పార్టీసభ్యులు వసూలుచేసి రు 70 లు ఇచ్చారు.

అంకమ్మ గూడూరులో

లేగుంటపాడు

కర్నూలు జిల్లా

కర్నూలు టౌను	180-0-0
నందికొట్కూరు తాలూకా	548-0-0
కంభం తాలూకా	651-0-0
నంద్యాల టౌను	108-0-0
	1486-0-0

వ్యవసాయ కళాశాల విద్యార్థుల సమ్మె

హోటల్ వర్కర్లపై దౌర్జన్యం

దొంగ వ్యాపారి పట్టుబడ్డాడు

భద్రం అరెస్టయ్యాక బుద్ధిరాజువారి కుట్రలు

కార్మికసంఘాన్ని వశపర్చుకోడానికి

విశాఖపట్నం, జనవరి 31

విజయనగరంలో జట్టాబండ్లవారి అవస్థ

విజయనగరం జనవరి 24

జయంతిలో పోలీసుల బెదిరింపు

జయంతి, ఫిబ్రవరి 1

ఆర్డినెన్సుపై నిరసన

రాష్ట్ర కేంద్రప్రభుత్వాలకు ఏకధారగా టెలిగ్రాంలు

బెజవాడ, ఫిబ్రవరి 2

మద్రాసు గవర్నరు గతనెల 28 వ తేదీని ప్రకటించిన ఆర్డినెన్సును కాంగ్రెసు ప్రభుత్వం అమలు జరుపుతూంది. రాష్ట్రమంతటా పోలీసు దాడులు, సోదాలు, అరెస్టులు, మితిమీరుతున్నాయి. బెజవాడ, గుడివాడ మొదలైన పట్టణాలలో 144 సెక్షను కూడా ప్రకటించబడింది. గుంటూరులో సభలను, ప్రదర్శనాలను నిషేధించారు. రాష్ట్రంలో యిప్పటివరకు 120 మంది ప్రజానాయకులు డిటెన్యూలుగా తీసుకుపోబడ్డారు. ఇంకా అనేకులు సబ్‌జైళ్ళలో పడివున్నారు.

ఈ ఆర్డినెన్సు పరిపాలనను నిరసిస్తూ నాయకులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ, పట్టణాలనుండి, పల్లెలనుండి, వివిధసంస్థలు,

విచారణ కమిటీ ముందు నిజం చెప్పనీయరట

కడివెండిలో దేశముఖుల పోలీసుల దౌర్జన్యాలు

కడివెండి, జనవరి 27

కడివెండి గ్రామం దేశ్ముఖు రౌడీల, సైనికుల, రిజర్వు పోలీసుల అఘాయిత్యాల కిదివరకెన్నోసార్లు గురి అయిన సంగతి పాఠకులకు విదితమే. గత 21వ తేదీన తిరిగి 30 మంది రిజర్వు పోలీసులు యీ గ్రామానికి వచ్చారు. పోలీసులు వీధులలో ఇష్టం వచ్చినట్లుగా తిరుగుతూ "ఆంధ్రమహాసభకు సంబంధించిన వారినందరినీ అరెస్టు చేస్తాం, ఆస్తులను జప్తు చేస్తాం, మీ నాయకులను నల్లసముద్రంలోకి పంపిస్తాం" అంటూ బెదరించసాగారు.

16 రోజుల క్రితమే 50 మంది జైలు నుండి విడుదలయి వచ్చారు. ఇంకా 12 మంది జైలులోనే వున్నారు. పోలీసులు, దేశ ముఖ్లు, రౌడీలు జరిపిన అఘాయిత్యాలను, విచారణ కమిటీ ముందు ప్రజలు విశ్వసింగా చెప్పుకోవాలని ఈ విడుదలయినవారు ప్రజలకు చెప్పి ధైర్యం కల్గిస్తున్నారు. ఆంధ్ర మహాసభ అంటే భయం కల్పించి, విచారణ కమిటీ ముందు నిజం చెప్పకుండా ఉద్యమాన్ని నామరూపాలు లేకుండా చేయాలనే పోలీసులు వచ్చారు. జాగీర్దారులు, దేశ ముఖులు ప్రభుత్వమూ, తాము గావించిన ఘోరకృత్యాలు విచారణ కమిటీలో బయట పడతాయని భయపడుతున్నారు. అందుచేతనే తిరిగి ఈ పోలీసులను రప్పించారు.

గ్రామ గ్రామాన పోలీసు బందోబస్తు

జనగామ తాలూకాలో గ్రామ గ్రామాన 20 మంది పోలీసుల చొప్పున నియమించు తుంది.

22వ తేదీన గ్రామంలో కరపత్రాలు కను పించాయి. రిజర్వు పోలీసులకు వెర్రెత్తింది. ప్రతి వీధిలోకి వెళ్లి గత్తి రైతులవద్దనున్న కరపత్రాలను లాగుకొన్నారు. నానాబూతులు తిడుతూ, కాల్చి చంపుతామని బెదరించారు. మున్ముందు కరపత్రాలు ఎవరివద్దనైనా కనబడితే వారిని అరెస్టుచేస్తామని బెదరించారు.

కోళ్లు, కోడిగుడ్లు, పొగాకును, బలవంతంగా వసూలు చేస్తున్నారు. గొడకులస్తుల నుండి కల్లుకూడా తీస్తున్నారు వర్తకులవద్దనుండి వంటసామగ్రి సర్వంధంగా వసూలు చేశారు.

భలేమంచి సమయం

ఇదే "భలే మంచి సమయం" అనుకొని, విసునూరి కానిస్టేబుల్ రాముడు తన కొడుకు పెండ్లికి డబ్బు వసూలు ప్రారంభించాడు. డబ్బీయకపోతే అరెస్టుచేస్తామని బెదరించు తున్నాడు. ఒక్క దేవరుప్పుల గ్రామంలోనే 150 రూపాయలు అతడు వసూలు చేశాడు. పూర్వంకంటె అన్నివిధాల దౌర్జన్యం, వెట్టి సాగించుతున్నారు.

రౌడీలకు సబ్‌యిన్‌స్పెక్టర్ హామీ

23వ తేదీన ముంతటం (సబ్ ఇనస్పెక్టర్) కడివెండి వచ్చారు. ఆదివరలో విసునూరి దేశముఖు రౌడీలు, కోదండరామిరెడ్డి గారి ఇంటిని మరి 5 గురు రైతుల ఇండ్లను దోచుకొన్నారు. దేశముఖ్‌తల్లి యింట్లో ఆ అన్నిటి వింపారు. దోచుకొన్న రౌడీలను సబ్ ఇనస్పెక్టర్ పిలిచి "మీకేం భయ్యాలేదు. మిమ్మల్ని అరెస్టుచేయము" అని హామీ ఇచ్చాడు. దోచుకోబడిన రైతులు మొర పెట్టుకోబోతే, వారిపై మండివడ్డాడు.

హుబ్లీ మునిసిపల్ కార్మికుల సమ్మె

హుబ్లీ, ఫిబ్రవరి 2

హుబ్లీ మునిసిపల్ బరో తమ కోరికలను పూర్తిగా అంగీకరించనందుకై వీధులు తుడుచువారు, పాకీపనివారు మొత్తం 300 మంది నేటినుండి సమ్మె ప్రారంభించారు.

మునిసిపాలిటీ కార్మికులు కోరినట్లుగా నెలకు రు 6 లు జీతం పెంచడానికి వొప్పు కున్నా బోనసు ఇవ్వమన్నారు.

బలాత్కారపు మధ్యవర్తిత్వం

బొంబాయి, ఫిబ్రవరి 2

బొంబాయి మునిసిపాలిటీ గుమాస్తాలు తమ యూనియనును గుర్తించాలనీ, అధికజీతాలు కావాలనీ, కోరుతూ ఫిబ్రవరి 3 నుంచి సమ్మె చేస్తామని నోటీసు యిచ్చారు.

ఎంతో కాలంనుంచి తమ కోర్కెలను గురించి వారు ప్రభుత్వానికి తెలుపుతున్నా కదలని ప్రభుత్వం, చిన్నమ బలాత్కారంగా అడ్డుదిడ్డేటరును నియమించి అతని విచారణకు విశ్వదగాలని యూనియనుకు తెలిపింది. విచారణ జరుగుతు వడుస్తూండగా వంపూన్నీ, సమ్మెను విచ్ఛిన్నం చేయడానికై వ్యవధికోసం చేసినపని ఇది. దీనికి సమ్మెదారులు అంగీకరించకపోతే సమ్మె చట్ట విరుద్ధంగా ప్రకటించడానికి బొంబాయి కాంగ్రెసు మంత్రులు 1938 లోనే ఒక బిల్లు వేసుకున్నారు.

గుమాస్తాల యూనియను కాంగ్రెసు ప్రభుత్వంవారు తనపై ప్రయోగించిన ఈ నిర్బంధ విచారణకు అసమ్మతి తెలుపుతూ విధిలేక అంగీకరించింది.

బానిస చిహ్నమైన యూనియన్ జాక్

ఒరిస్సా పాఠశాలలపై ఎగరదు

కటక్, ఫిబ్రవరి 1

ఇకముందు ఒరిస్సాలో ఏ పాఠశాలపైనా యూనియన్‌జాక్ ఎగరవేయబడదు అని ఒరిస్సా ప్రభుత్వం హామీ ఇచ్చినమీద కటక్‌లోని రావెన్షా కాలేజీ విద్యార్థుల సమ్మె ముగించారు.

కాలేజీ అటంరోజున అధికారులు యూనియన్‌జాక్ ఎగరవేస్తే విద్యార్థులు తీసివేశారు. దానిమీద అధికారులు విద్యార్థుల మీద జరిమానాలు విధించారు. విద్యార్థులు సమ్మె చేసారు. కాని, సమ్మె తీవ్రత తగ్గలేదు. ప్రభుత్వం కలగచేసుకొంది. జెండా తీసివేసిన విద్యార్థి క్రమశిక్షణ భంగానికి పశ్చాత్తాపం తెలపాలనీ, ప్రభుత్వం కోరింది. ఇకముందు ఏవిద్యాసంస్థమీదనూ యూనియన్‌జాక్ ఎగరవేయమనీ, అరెస్టయినవారిని వదులుతామనీ, సమ్మె చేసినందుకు విద్యార్థులను శిక్షించమనీ ప్రభుత్వం హామీ యిచ్చింది.

దానిమీద విద్యార్థులు సమ్మె విరమించడానికి అంగీకరించారు. అరెస్టయినవారిని విడుదలచేశారు. యూనియన్‌జాక్ తీసివేసిన విద్యార్థి నామమాత్రంగా క్రమశిక్షణభంగానికి విచారం తెలియజేస్తూ ఇలా చెప్పాడు:

"యూనియన్‌జాక్ మన బానిసత్వానికి చిహ్నం. అందుచేత దానిని నేను తీసివేశాను."

ప్రజాశక్తి చందా వివరాలు

సంవత్సరం చందా	రు. 24—0—0
అర్ధ సం॥ చందా	12—0—0
విడిపత్రిక	0—1—0
వారపత్రిక సం॥ చందా	9—0—0
వారపత్రిక	0—3—0

ఇటలీలో యుగోస్లావియా అధికారి హత్య

బ్రిటిష్ ప్రోత్సాహంతో

రోమ్, ఫిబ్రవరి 2

యుద్ధకాలంలో ఇటలీకి బలవంతంగా తేబడిన యుగోస్లావియా పౌరులను తిరిగి తమ దేశానికి పంపే ఏర్పాట్లకోసం యుగోస్లావియా ప్రభుత్వం మైకాన్ గ్లాన్‌నిక్ అనే ఉద్యోగిని నియమించింది ఇటలీలో ఉన్న యుగోస్లావియా ద్రోహులు ఇతనిని నేపుల్సు దగ్గర ఇటీవల ఖూనీచేశారు.

ఈ హత్యను ఖండిస్తూ ఇటలీలోని యుగోస్లావియా ప్రభుత్వ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ స్లోవెన్ స్మోడ్లాకా ఇలాఅన్నారు:

"ఈ హత్యకు బాధ్యత అంతా ఇటలీలోని బ్రిటిష్ ఆక్రమణ అధికారులదే. ఈ అధికారులకు, యుగోస్లావియాకు మధ్య సంబంధాలను చెడగొట్టుతున్న చర్యల్లో ఇది ఒకటిగా భావించాలి. మిహైలోవిచ్ (ఇటీవల ఉరితీయబడిన యుగోస్లావియా ద్రోహి) అనుచరులూ, యుద్ధనేరస్తులూ ఇటలీలో చాలమంది ఉన్నారు. వారిని అప్పగించండని యుగోస్లావియా ప్రభుత్వం ఈ బ్రిటిష్ అధికారులను ఎన్నోసార్లు కోరింది. ఆకోరికను నిరాకరించారు. యుగోస్లావియా ద్రోహులకు ఆశ్రయమిచ్చారు. దాని ఫలితమే ఈదారుణ హత్య."

ఇటలీలో నూతన మంత్రివర్గం

రోమ్, ఫిబ్రవరి 2

ఇటలీ కొత్తమంత్రివర్గం ఈవేళ ఏర్పడింది.

వెనుకటి ప్రధానమంత్రి డిగాస్పెరీ (క్రిస్టియన్ డెమాక్రటిక్‌పార్టీ నాయకుడు) ఇప్పుడు కూడా ప్రధానమంత్రిగా ఉంటాడు. అంతేకాక అంతరంగిక, ఆర్థిక, వ్యవసాయ, విద్య మొదలైన శాఖలకు క్రిస్టియన్ డెమాక్రటిక్‌పార్టీ సభ్యులు నియమింపబడ్డారు. న్యాయశాఖ, పబ్లిక్‌వర్కుస్ప, రవాణా శాఖలు మూడింటికీ కమ్యూనిస్టులు నియమింపబడ్డారు. పరిశ్రమ, వ్యాపారశాఖ, కార్మిక, పోస్టు-టెలిగ్రాఫ్ శాఖలకు సోషలిస్టుపార్టీవారు నియమింపబడ్డారు.

ఇండిపెండెంటు సభ్యుడయిన కౌంటు కార్లో స్ఫోర్జా విదేశాంగమంత్రిగా నియమింపబడ్డాడు. దేశరక్షణశాఖ విషయం ఇంకా తేలలేదు.

ఫ్రెంచి అధికారి నాజీ ధోరణి

'డైలీ వర్కర్' ఖండన

లండన్, ఫిబ్రవరి 1

ఆగ్నేయ ఆసియాలో కమ్యూనిస్టు రాజ్యాన్ని స్థాపించడమే వీట్-నామ్ రిపబ్లిక్ నాయకుల ఉద్దేశమనే, బ్రిటన్, డచ్చి, అమెరికా దేశాలు తమ వలసదేశాలను కాపాడుకోవాలంటే దీనిని అణచడానికి తోడ్పడాలనీ ఇండో-చైనాలోని ఫ్రెంచి హైకమీషనర్ అర్జెన్లూ ఇటీవల ఒక ప్రకటన చేశాడు. దీనిని ఖండిస్తూ బ్రిటిషు కమ్యూనిస్టు పత్రిక 'డైలీవర్కర్' ఇలా వ్రాసింది:

"ఈ మాటలు జర్మను నాజీ అధికారులకే తగును.

"ఫ్రాన్సులో దేశరక్షణశాఖ మ్యూనస్టులకు చెందకుండా తమ చేతిలోనే వుంచుకోవాలని అభివృద్ధినిరోధక వర్గాలెందుకని ఉబలాటపడ్డాయో ఈమాటలమవింబోధపడుతోంది.

"ఫ్రెంచి సామ్రాజ్యవాద మిలిటరీ అధికారుల పగాకోరుతనమూ, ఒడంబడికలను కాలదన్నేతత్వమూ ఈమాటల్లో స్పష్టమౌతుంది తమసామ్రాజ్యాధికారాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతో వీరే ఇండో చైనాలో యుద్ధాన్ని రెచ్చగొట్టారని ఈ మాటలు విశదం చేస్తున్నాయి.

"నాజీ దురాక్రమణనుండి తన స్వాతంత్ర్యముకోసం మహోజ్వల పోరాటం సాగించి, యావత్ ప్రపంచమన్ననలనందిన ఫ్రాన్సు, ఈనాడు మరొకదేశం యొక్క స్వాతంత్ర్యాన్ని అణచడానికి పూనుకుంటున్నదంటే చాలవిచారకరమైన విషయం."

నెహ్రూ ఉద్దేశాలకు విరుద్ధంగా దేశరక్షణశాఖవారి ప్రవర్తన

వీట్-నామ్‌పై యుద్ధానికి మిలిటరీ సరుకుల అమ్మకం

(మా విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 31

ఇండియా కేంద్రప్రభుత్వ దేశరక్షణశాఖ వారు (సర్దార్ బలదేవ్‌సింగ్ శాఖ) జనవరి మొదటివారంలో ఫ్రెంచి మిలిటరీ అధికారులకు అయిదువేల పారాచూట్లను (గాలి గుమ్మటాలు) అమ్మారు. వీటిని వీట్-నామ్ రిపబ్లిక్కుపై యుద్ధంలో ఉపయోగిస్తారని తెలిసికూడా ఇలా అమ్మారు.

వీట్-నామ్ సోదరుల స్వాతంత్ర్య పోరాటానికి భారత ప్రజలు అన్నివిధాలా తోడ్పడాలనీ, వలంటీర్లు కావాలని వీట్-నామ్ ప్రతినిధి కోరిన కోరికను నెరవేర్చాలనీ కేంద్ర ప్రభుత్వ నాయకుడు జవహర్లాల్ నెహ్రూ మొన్న మొన్ననే ఉజ్వల సందేశాన్ని ప్రకటించారు. వీట్-నామ్ స్వాతంత్ర్య పోరాటం పట్ల సానుభూతి ప్రదర్శనల్లో కలకత్తాలోనూ, ఇతరచోట్లా భారత విద్యార్థులూ, యువకులూ రక్తం ధారపోశారు. నెహ్రూ ఆదేశానుసారం వలంటీర్లు, వైద్యులు వీట్-నామ్ వెళ్ళడానికి ముందుకు వస్తున్నారు. ఒకవైపు ఇలా జరుగుతూండగానే, మరోవైపు దేశరక్షణ శాఖకు చెందిన బ్రిటిష్ మిలిటరీ అధికారులు ఈవిధంగా ఫ్రెంచి సామ్రాజ్యవాదులకు మిలిటరీ సరుకులను అమ్ముతున్నారు.

వీట్-నామ్ సహాయానికి బెనారెస్ విద్యార్థుల ఉత్సాహం

బెనారెస్, ఫిబ్రవరి 1

బెనారెస్ హిందూ విశ్వవిద్యాలయంలోని 20 మంది విద్యార్థులు వీట్-నామ్‌కు వాలంటీర్లుగా వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నామనీ, తగు ప్రయాణ సౌకర్యాలు కలిగించవలసిందనీ నెహ్రూకు తంతి పంపారు.

లీగు వర్కింగ్ కమిటీ తీర్మానాలు

కరాచీ, ఫిబ్రవరి 1

అఖిల భారత ముస్లింలీగ్ వర్కింగ్ కమిటీ పంజాబు ప్రభుత్వ దమన నీతిని ఖండించుతూ, నేషనల్ గార్డ్సుపై నిషేధం రద్దుచేయ గల్గించుకొన్నందుకు పంజాబు లీగ్‌ను అభినందించుతూ ఒక తీర్మానం చేసింది.

అస్సాం రైతులను భూములనుండి తొలగించడాన్ని ఖండిస్తూ ఈ దిగువ తీర్మానం చేసారు:

"గో భూములుగా రిజర్వు చేయబడియనే పేరుతో అస్సాం కాంగ్రెసు ప్రభుత్వం బెంగాల్ నుంచి వలస వచ్చిన రైతులను భూములనుంచి తప్పించి, వారు పండించుకొన్న పంటలన్నీ వేలం వేయడం అన్యాయము, అనాగరికము.

"రైతులనుభూములనుంచితొలగించడము పంటలు వేలం వేయడము వెంటనే నిలపాలని అస్సాం ప్రభుత్వాన్ని కోరుతున్నాం. దేశంలో ఆహారం దొరకడం కష్టమైపోయి, విదేశాలనుంచి ఆహారం తెప్పించుకొనేటందుకు అలమటిస్తున్న ఈ సమయంలో రైతులను వ్యవసాయం చేయకుండా అడ్డగించడం ఆశ్చర్యకరం."

మరొక తీర్మానంలో భారతదేశంలోని వేరు వేరు రాష్ట్రాలలో కాంగ్రెసుప్రభుత్వాల క్రింద ముస్లిములకు జరుగుతున్న అన్యాయాలను ఖండించారు.

హజారా ప్రాంతంలో సరిహద్దులోని తెగలవారు చేసిన దాడులకు శిక్షగా రు. 76000 లు జరిమానా, 75 రైఫిళ్ళు యివ్వాలని, 40 మందిని పూచీకత్తుగా తమకు వప్పచెప్పాలనీ భారత ప్రభుత్వంయొక్క రాజకీయశాఖ అడగడం అన్యాయమని ఖండించారు.

"పూచీకత్తుగా మనుష్యులను వొప్పచెప్పమనడం 20వ శతాబ్దంలో అడగవలసినది కాదు అనాగరికచర్య, స్వతంత్ర ప్రజలను బానిసలను చేయడానికి ఈ విధంగా ప్రవర్తించడం ఆశ్చర్యకరం. భారత ప్రభుత్వపు రాజకీయశాఖవారు సరిహద్దు రాష్ట్ర ప్రభుత్వము ఈ విధంగా సరిహద్దులోని ముస్లిములను అణచివేసే ధోరణిని వదులుకోవాలని కోరుతున్నాము"

బీహారు మతకలహాలపై తీర్మానం

బీహారు మతకలహాలలో జరిగిన ఘోర హత్యాకాండకు అసహ్యత ప్రకటిస్తూ లీగ్ వర్కింగ్ కమిటీ అల్పసంఖ్యాకులకు రక్షణ యివ్వలేకపోయిన బీహారు ప్రభుత్వంయొక్క అసమర్థతను ఖండించింది. ఈ దిగువ చర్యలు వెంటనే తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

లీగ్ పోరాటం పౌరసత్వ హక్కులకే

జిన్నా ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 2

పంజాబు పరిస్థితులపై జనాబ్ జిన్నా ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు:

"రాష్ట్రంలో మతావేశాలు పెరిగి శాంతిభంగం జరుగుతుందనే భయంతో పంజాబు ప్రభుత్వం ఈ విధంగా చేస్తూందనుకోవడం పొరపాటు.

"ఈ ప్రభుత్వానికి బలంలేదు. ఒకదానికొకటి సంబంధంలేని ముఠాలు కలిసి అతి స్వల్పమైన మెజారిటీతో ఏర్పడింది. దీనికి నిలకడలేదు. అందుచేతనే ఏ విధంగానైనా ఈ ప్రభుత్వం మరికొంతకాలం సాగడం కొరకై ఎన్నికలయి ప్రభుత్వం ఏర్పడిన ఈ ఏడాదికాలంలో ఒక్కమారుకన్న అసెంబ్లీని సమావేశపరచనేలేదు. అదిఅయినాకొద్దిరోజులపాటే జరిగింది. ప్రతిపక్షంవారి తీర్మానాలకు, చర్చలకు తావివ్వలేదు.

"అసెంబ్లీలో ఆవిధంగాచేస్తూ వెలుపల ప్రజలనోరుమూయించడానికై ఇంచుమించు రాష్ట్రమంతటా ఊరేగింపులూ, సభలూ నిషేధించబడ్డాయి.

"ఈ పరిస్థితులను మార్చడానికై ముస్లింలీగ్ పోరాడుతూంది. ఇది మతసమస్య కానేకాదు. ప్రతి పంజాబు నివాసీ ఏమతంవారైనా పౌరసత్వహక్కుల రక్షణకై పోరాడుతూన్న ఈ ముస్లింలీగ్ పోరాటంలో తోడ్పడాలి.

"ఎంత ఉద్రేకపరచే పరిస్థితులు వచ్చినా శాంతంగా వుండవలసిందని పంజాబుముస్లిం యువకులను కోరుతున్నాను.

"మీరు జరుపుతూన్న పోరాటానికి అఖిల భారత ముస్లింలీగ్ శక్తివంచనలేకుండా సహాయం చేస్తుంది."

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada. Consulting Editor M. Chandrasekhara R...

END OF ISSUE